- ఆధారాలు లేకుండా ఆరోపణలా?.. ఈడీపై సుప్రీం ఫైర్
- అసెంబ్లీలో ప్రశ్నల ఉపసంహరణకు 20 లక్షల లంచం
- ఉజ్జయిని మహాంకాళి గుడిలో అగ్ని ప్రమాదం
- పాకిస్థాన్‌కు చీనాబ్ నదీ జలాలు బంద్
- భారత్‌పై పాకిస్థానీ హ్యాకర్ల దాడులు

....లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



మంగళవారం TUESDAY 6.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 331 ‖ వెల (Price) రూ.6.50 | నవమి

మంగళ వారం, సూర్యోదయం: 5-48, సూర్యాస్తమయం: 6-38. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: నవమి ఉదయం 8-39 వరకు, తదుపరి దశమి. నక్షత్రం: మఖ పగలు 3-52 వరకు. వర్జ్యం: రాత్రి 12-39 నుంచి రాత్రి 2-24 వరకు. రాహుకాలం: పగలు 3-24 నుంచి సాయంత్రం 5-00 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-22 నుంచి ఉదయం 9-13 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు. అమృతకాలం: పగలు 1-16 నుంచి పగలు 3-00 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


ఇది కదా! దుబారా!!

రాష్ట్రంలో అందాల పోటీల ఏర్పాట్ల కోసమని ప్రభుత్వం పెడుతున్న ఖర్చు లెక్క దాదాపు ₹ 200 కోట్లు!

హైదరాబాద్‌లో పైలాన్లు కట్టడం, మూసీలో బోట్లు నడపడం ఎట్లానో తెలుసుకునేందుకు టూరిజం శాఖ విదేశాలకు పంపిన 10 మంది బృందానికి అయిన ఖర్చు లెక్క దాదాపు ₹4.52 కోట్లు!


అధ్యయనాల పేరిట జీహెచ్ఎంసీ కమిషనర్ మొదలుకొని మున్సిపల్ శాఖ ఉన్నతాధికారి దాకా గత ఏడాదిన్నరలో చేసిన ఖర్చు లెక్క దాదాపు ₹ 22.02 కోట్లు!

100 కిలోమీటర్ల దూరానికి కూడా మంత్రులు గాలి మోటర్లు వేసుకొని 2025 జనవరి నుంచి ఏప్రిల్ 30 వరకు చేసిన సుడిగాలి పర్యటనలకు అయిన ఖర్చు లెక్క దాదాపు ₹ 17.22 కోట్లు!

భూ భారతి అధ్యయనం కోసం పర్యటనలు చేశానంటూ ఆ శాఖ ఉన్నతాధికారి ఒకరు చెప్పిన ఖర్చు లెక్క దాదాపు ₹ 9.16 కోట్లు!

ఢిల్లీ పర్యటనల కోసం ప్రత్యేక విమానాలు వాడినప్పటికీ, కాదని ఎకానమీ క్లాసులోనే వెళ్లినట్టు చెప్పిన అబద్ధాన్ని లెక్కవేసుకున్నా సీఎంకు, ఆయన భద్రతా సిబ్బందికి 42 సార్లకు అయిన ఖర్చు లెక్క దాదాపు ₹45.68 కోట్లు!

ముక్కోటి దేవతల మీద ఒట్టు.. ఇవన్నీ దుబారా కానే కావు



# మొత్తం.. దివాలా తీసినం!

రాష్ట్రం ఆర్థికంగా బాగాలేదు.. అప్పు పుడుతలేదు.. ఎవడూ అణాపైసా ఇస్తలేడు. తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులను బ్యాంకర్లు దొంగలను చూసినట్టు చూస్తున్నరు. ఢిల్లీకి పోతే వీడు వస్తే చెప్పులు కూడా ఎత్తుక పోయేటట్టున్నడని ఎవడు కూడా అపాయింట్‌మెంట్ ఇస్తలేడు. దేశం ముందర ఆ పరిస్థితి ఉన్నది. అప్పు పుడితే నేను కూడా ఏదో ఒకటి చేసి తెచ్చి ఇచ్చేటోన్ని. ఎవడూ బజార్ల నమ్ముతలేడు. నన్ను కోసినా 18500 కోట్ల రూపాయల కంటే ఎక్కువ ఆదాయం లేదు.ఏం జేస్తరయ్యా నన్ను.. చెప్పండ్రి? ఉద్యోగ సంఘాల నాయకులను అడుగుతున్న ఏంజేస్తరు నన్ను? కోసుకొని తింటరా? ఏం జేస్తరు?

> "ఉన్నదే 18500 కోట్లు. ఎట్ల పంచుదామో చెప్పండ్రి. ఏది ఆపుమంటరో చెప్పండ్రి? వృద్ధాప్య పింఛన్లు ఆపుమంటరా? ఉచిత కరెంటు ఆపుమంటరా? షాదీముబారక్ ఆపుమంటరా? ఏది ఆపుతరో ప్రజలకు చెప్పండ్రి? అయ్యా..! మీది ఆపేసి మేం బోనస్‌లు తీసుకుంటం.. జీతాలు పెంచుకుంటం.. మేం తినంగ మిగిలితే మీకు ఇస్తం అని ప్రజలకు చెప్తామంటే.. చెప్పండి. బహిరంగ సభ ఏర్పాటు చేద్దాం. 10 లక్షల మందిని తెస్తా.. ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడండి.. ఇగో ముఖ్యమంత్రికి ఈ చిట్టీ ఇచ్చినం దీని ప్రకారం పరిపాలన జరుగుతుందని చెప్పండి.

- ప్రభుత్వ ఉద్యోగులను నేను అడుగుతున్న
- మీరు ఎవరి మీద సమరం చేస్తరు?
- ఉద్యోగాలిచ్చిన తెలంగాణ ప్రజల మీదనా?
- ప్రజలపై యుద్ధం చేసి బాగుపడుతరా?
- జనం కష్టాల్లో ఉంటే అండగా ఉండరా?
- కొత్త కోర్కెలతో ధర్నా చేస్తే ఉన్నది కూల్తది
- పన్నులైనా పెంచాలి.. పథకాలైనా ఆపాలి
- అప్పుడే మీ డిమాండ్లను నెరవేర్చగలం
- ఏ పథకం ఆపుదామో మీరే చెప్పండి..
- 10 లక్షల మందితో బహిరంగసభ పెడతా
- ప్రజలకు ఏం చెప్తరో ఆ సభలో మీరే చెప్పండి
- మేం తినంగ మిగిలిందే ప్రజలకిస్తమని చెప్తరా?
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

ఎవ్వడూ మనల్ని నమ్ముతలేడు
అణాపైసా అప్పు కూడా పుడుతలేదు
మనల్ని దొంగల్లా చూస్తున్నరు
ఎవడూ అపాయింట్‌మెంట్ ఇస్తలేడు

పీఆర్సీ ప్రకటించాలని, కరువు భత్యాలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం రేవంత్‌రెడ్డి నిస్సహాయంగా చేతులెత్తేసిన స్థితిలో వ్యాఖ్యలు చేశారు. ఆర్థికంగా రాష్ట్రం దివాలా స్థితిలో ఉన్నదని ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులపై తీవ్రంగా మండిపడ్డారు. పథకాలను ఆపేయడం లేదా పన్నులు పెంచి ప్రజలపై భారం మోపడం అనే రెండింటిలో ఏదో ఒకటి చేస్తే తప్ప ఉద్యోగుల కోర్కెలు నెరవేర్చలేమని స్పష్టం చేశారు. 'ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిన ఉద్యోగ సంఘాల నాయకులు సమరం అని ప్రకటిస్తున్నారు.. ఎవరి మీద మీ సమరం? తెలంగాణ ప్రజలపైనా?' అని ప్రశ్నించారు. సోమవారం పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. › 2

## మేం బోనస్ అడగలే!

మా డబ్బులే ఇవ్వాలంటున్నం

ఆర్థికేతర డిమాండ్ల సంగతేంది?

7 నెలలుగా చర్చలకు పిలవలేదు

గంట సమయమిచ్చే తీరిక లేదా?

ఉద్యోగ సంఘాల తీవ్ర ఆగ్రహం



మేం జీతాలు అడుగుతున్నం.. నిరసన మా హక్కు: జగదీశ్వర్

మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిండ్రు: ధ్వజమెత్తిన ముజీబ్ హుస్సేనీ

మేం దాచుకున్న డబ్బులు మాకివ్వరా?: పుల్లం దామోదర్‌రెడ్డి › 2

ఆ మాటలు విచారకరం : చావా రవి

# రేపు దేశమంతా మాక్ డ్రిల్స్

## శత్రు దాడిని ఎదుర్కొనేలా పౌరులకు స్వీయ రక్షణపై శిక్షణ



యుద్ధం వస్తే తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రమైన సూచనలు

పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల వేళ పలు రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు

1971 యుద్ధం తర్వాత మళ్లీ ఇప్పుడే ఈ తరహా మాక్ డ్రిల్స్

న్యూఢిల్లీ, మే 5: పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు ఇప్పటికే క్షీణించాయి. రక్షణ వ్యవస్థల సన్నద్ధతను ఉభయ దేశాలూ ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో సోమవారం కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పలు రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. శత్రువుల నుంచి దాడులు ఎదురైన పక్షంలో పౌరులు సమర్థవంతంగా ఆత్మరక్షణ చేసుకునేందుకు పాటించాల్సిన అంశాలపై మే 7న (బుధవారం) సెక్యూరిటీ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించింది. సెక్యూరిటీ మాక్ డ్రిల్స్ నిర్వహణ సందర్భంగా తీసుకోవలసిన చర్యలను కూడా కేంద్రం సూచించింది.

### సెక్యూరిటీ మాక్ డ్రిల్స్ ఇలా..

కేంద్రం సూచనల ప్రకారం.. ఆకాశం నుంచి దాడులు జరగడానికి ముందు వార్నింగ్ సైరన్లు మోగించాలి. శత్రు దాడి జరిగిన పక్షంలో తమను తాము రక్షించుకునేందుకు అవసరమైన శిక్షణను పౌరులు, విద్యార్థులు, ఇతర వర్గాలకు ఇవ్వాలి. హఠాత్తుగా విద్యుత్తు సరఫరాను నిలిపివేసే సౌకర్యాన్ని అందుబాటులో ఉంచుకోవాలి. కీలక ప్లాంట్లు లేదా స్థావరాలను గోప్యంగా ఉంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి. ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలింపుపై రిహార్సల్స్ చేయడం వంటి చర్యలను కేంద్రం సూచించింది. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌లోగల కంటోన్మెంట్ ప్రాంతంలో ఆదివారం రాత్రి 9 నుంచి 9.30 గంటల వరకు అధికారులు › 7వ పేజీలో

## అడకత్తెరలో పాకిస్థాన్!

- దౌత్యమార్గంలోనూ భారత్ దాడి › 7
- ఉగ్రవాదంపై పోరులో ఇండియాకు సహకరించడానికి రష్యా, జపాన్ ఓకే
- ఉక్కిరిబిక్కిరవుతున్న దాయాది దేశం



ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలో వైరా-సత్తుపల్లి జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న రైతులు

# టార్పాలిన్లు దిక్కులేవు.. గన్నీలు గతిలేవు

కొనుగోలు కేంద్రాల్లో సమస్యల తాండవం.. వర్షాలతో తడిసిపోతున్న వడ్లు

కాంటా పెట్టి ఎత్తేందుకు 15 రోజులు.. సెంటర్లలోనే రైతుల పడిగాపులు

తాగేందుకు గుక్కెడు నీళ్లు కూడా కరువు.. నిర్వాహకుల ఇష్టారాజ్యం › 5

కొనుగోళ్లు నిలిచి.. కడుపు మండి రోడ్డెక్కిన రైతులు

వడ్లెప్పుడు కొంటరని నిలదీత.. ధర్నాలతో స్తంభించిన రహదారులు


KONERU LAKSHMAIAH EDUCATION FOUNDATION
(Deemed to be University)

KL UNIVERSITY VIJAYAWADA | 45 YEARS OF EDUCATIONAL LEADERSHIP | nirf Rank 2024 22 AMONG ALL UNIVERSITIES | KLH UNIVERSITY HYDERABAD

COUNSELLING SCHEDULE FOR B.TECH ADMISSIONS 2025
VIJAYAWADA & HYDERABAD CAMPUSES

| DATE | MORNING SESSION (9:30 AM - 1:30 PM) | AFTERNOON SESSION (2 PM-6 PM) |
|---|---|---|
| 8th May 2025 Thursday | KLEEE Ranks 1-30,000 & SC/ST/OBC candidates with any KLEEE Rank / 60% in 10+2. Sports/Cultural/NCC/Ex-Service Men Children/ Physically Challenged Students. | IPE 80% above Candidates |
| 9th May 2025 Friday | KLEEE Ranks 30,001 - 50,000 & IPE 70% above Candidates | KLEEE Ranks 50,001- 60,000 & IPE 60% above Candidates |
| 10th May 2025 Saturday | KLEEE Ranks 60,001-80,000 | KLEEE Ranks 80,001-1,00,000 |
| 11th May 2025 Sunday | JEE Mains 80 Percentile & above Candidates | JEE Mains 60 Percentile & above Candidates |

SC/ST/OBC, Differently Abled & Sports quota Candidates are given special fee concession
For Scholarships, Reservations & Admission Call Letter visit : www.kluniversity.in

EDUCATION LOANS | Students can apply education loans from the bank counters being kept at the counselling centers.

ADMISSIONS HELP DESK

Information Centers : Srikakulam / Vizayanagaram - 7997995728 Vizag 7997995706 / Vijayawada - 7997998354 Guntur - 7997995106 Nellore - 7997998356 Prakasam - 7997998356 East Godavari - 7997995705 West Godavari - 7997995740 Tirupathi - 9492469999 Cuddapah- 7997995701 Ananthpur / Kurnool - 7997995711 Khammam - 7997995697 Hyderabad - 9550344777 Warangal - 7997995708 Karimnagar -9133924000 Nizambad - 7997998382 Mahaboob Nagar - 9154967918 Nalgonda - 7997993246

KL Campus : Green Fields, Vaddeswaram, Andhra Pradesh,

KLH Campus : ORR Exit 18, TSPA Junction, Chilkur Balaji Temple Road, Aziznagar, Hyderabad, Telangana.

KLH Bowrampet Campus : Bowrampet village, Near Sai Baba Temple, Medchal- Malkajgiri Dist. Hyderabad, Telangana

www.kluniversity.in | 9490361111


## 240 మెడికల్ సీట్లకు కోత

ముఖ్యమంత్రికి ఢిల్లీ మోజు.. సీఎంవోలో ఫైళ్లకు బూజు › 6

15 నెలలుగా పెండింగ్‌లో ఫైళ్లు

అధికారుల్లో సమన్వయ లోపం

తాజాగా ఫైళ్ల నివేదిక కోరిన సీఎం

## 'కోరుకొండ'లో మన కోటా కట్

విద్యార్థుల సైనిక్ స్కూల్ ఆశలపై అధికారుల నీళ్లు › 10

సీట్లు ఇవ్వలేమని స్పష్టీకరణ..

ఇప్పటికే ప్రవేశాల నిలిపివేత


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 68 | 140 | 235 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 162 | 267 |

Conditions Apply
Issued in the interest of consumers


# స్వామీజీపైనే అనుమానం

వేద పాఠశాలలో ఏదో జరిగింది.. దాన్ని చూసినందుకే ఇంత ఘోరం

మా కొడుకును లేకుంట చేసిండ్రు.. కరెంటు షాక్‌తో సచ్చిపోయిండన్నరు



ముందు రోజే వీడియో కాల్ మాట్లాడిండు

కేసు కోసం బాసర దాకా పోవాల్నంటే పూటకు లేనోళ్లం.. మాతోటి అయితలేదు

ఒక్కసారి పోయొస్తే 2 వేలు ఖర్చవుతున్నయి

వేద విద్యార్థి మణికంఠ తండ్రి రాజేందర్ ఆవేదన

వరంగల్, మే 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): మణికంఠ మరణం గురించి వేదపాఠశాల నిర్వాహకుడైన స్వామీజీపైనే తమకు అనుమానం ఉన్నదని మృతుడు బండారి మణికంఠ తండ్రి రాజేందర్ చెప్పారు. తమకు అసరా అవుతాడని అనుకున్న కొడుకును తమకు లేకుండా చేసి, తమ బతుకులు ఆగం చేశారని వాపోయారు. వేద పాఠశాలలో ఏదో జరిగిందని, అది చూసినందుకే తమ కొడుకును పొట్టనపెట్టుకున్నారని, హత్యచేసి, కరెంటు షాక్‌గా › 10వ పేజీలో

బాసరలో నెత్తుటి ఘోష!

## ప్రమాదమా? హత్యా?

› 10

లోహిత్ కేసులో సాక్షి మణికంఠ అనుమానాస్పద మృతి

కరెంట్ షాక్‌తో చనిపోయాడని చెప్తున్న ఆశ్రమ సిబ్బంది

సెలవులిచ్చినా మణికంఠను ఇంటికి ఎందుకు పంపలేదు?

## రజతోత్సవ సభకు వెళ్లాడని ఇందిరమ్మ ఇల్లు కట్

జాబితాలో పేరు తొలగించారని నల్లగొండ జిల్లా పాల్వాయికి చెందిన సాయి ఆవేదన

రేకుల ఇంటిలోనే ముగ్గురు పిల్లలతో జీవనం



> "ఇల్లు ఎందుకు ఇవ్వరని కాంగ్రెస్ నాయకులను అడిగితే నువ్వు బీఆర్ఎస్ మీటింగుకు పోయినవ్ కదా.. పోయి బీఆర్ఎస్ వాళ్లనే అడుగు అన్నరు.
>
> -బాధితుడు ముండ్ల సాయి

› 6